తెలుగు దిన పత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
శుక్రవారం 10-5-2024 | పేజీలు : 6
ఖమ్మం



## మధిరలో మార్నింగ్ వాక్ చేస్తూ ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న నామ

పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు

టీవీఎం పాఠశాల ఆవరణలో వాకర్స్

అంబారుపేట లోని కొలగాని టౌన్ షిప్ లో కలయిక వాకర్స్ క్లబ్

ట్యాంక్ బండ్ పై స్విమ్మర్స్ క్లబ్ సభ్యులతో ముఖాముఖి

2లో

- పక్కా లోకలైన నామను గెలిపించుకోవాలి
- మంచుకొండ రోడ్డు షోలో నామ నాగేశ్వరరావు, పువ్వాడ అజయ్ కుమార్, వద్దిరాజు రవిచంద్ర

పార్లమెంట్ ఎన్నికల్లో మోసపూరిత కాంగ్రెస్‌ను తరిమికొట్టి, కారు గుర్తుకు ఓటేసి తనను మంచి మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ప్రజలకు పిలుపునిచ్చారు గురువారం రాత్రి రఘునాధపాలెం మండలం మండలం మంచుకొండలో జరిగిన భారీ రోడ్ షో కు భారీగా హాజరైన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.



# అసమర్థ కాంగ్రెస్‌ను తరిమి కొట్టాలి

**ఖమ్మం ప్రతినిధి మే 9 ప్రజాజ్యోతి :** తప్పుడు వాగ్దానాలతో అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో అదే భ్రమలు కల్పించి గెలవాలని చూస్తుందని అన్నారు .కాంగ్రెస్ కుయుక్తులనుప్రజలు తిప్పికొట్టాలని అన్నారు. రెండు సార్లు గెలిపించి పార్లమెంటుకు పంపితే విభజన ప్రాజెక్టులకు నిధులు అనేక సమస్యలు, ప్రాజెక్టులు, రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఇతర సమస్యలపైన పార్లమెంటు లోపల, బయట పోరాడానని చెప్పారు. రైతు సమస్యలపై పార్లమెంటును స్తంభింపజేసి, బయట ధర్నాలు చేశామని చెప్పారు. రైతు వ్యతిరేక కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడి, కెసిఆర్ కు మద్దతుగా నిలవాలని అన్నారు. తనను గెలిపిస్తే పార్లమెంట్ కు వెళ్లి జిల్లా గొంతుకనై ఉద్యమిస్తామని , కార్యకర్తలకు అండగా ఉండి తన సత్తా చూపిస్తానని అన్నారు.వాగ్దానాల ద్వారా బాకీ పడ్డ కాంగ్రెస్ కు అడ్డుకట్ట వేయకపోతే ప్రజలకు భవిష్యత్ ఉండదన్నారు. కరెంట్ కోతలు, సాగు, తాగు నీరు లేక ప్రజలు అల్లాడి పోతున్నారని అన్నారు. మళ్లీ రాష్ట్రం పురోగంలో పాయనించాలంటే ఈ ఎన్నికల్లో చరిత్రను తిరగరాయలని అన్నారు. విజ్ఞత కలిగిన ప్రజలు ఆలోచించి ఓటు వేసి, కేసీఆర్ కు మద్దతుగా నిలవాలని కోరారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ

మిగతా 2లో





## గెలిపించండి ముగ్గురు మంత్రులతో నేను ఖమ్మానికి సేవ చేస్తా రామ సహాయం

2లో



బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు

# బీజేపీని గెలిపిస్తే ఖమ్మం అభివృద్ధి ఖాయం.

కారేపల్లి, మే 9 ప్రజా జ్యోతి: ఖమ్మం సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే బిజెపిని గెలిపించాలని, గతంలో అనేక పార్టీలకు అవకాశం ఇచ్చారని ఈ ఒక్కసారి బిజెపికి ఓటు వేయాలని పలువురు వక్తలు కోరారు. వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ గురువారం కారేపల్లి లో భారీ రోడ్ షో నిర్వహించారు. బీజేపీ, టీడీపీ, జనసేన, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా

మిగతా 4లో



# బిజెపిని గెలిపిస్తే ఖమ్మం అభివృద్ధి ఖాయం.

(మొదటిపేజీ తరువాయి)

గిరిజన సాంప్రదాయాలతో మహిళలు నేతలకు స్వాగతం పలికారు. ఈ రోడ్ షో లో కాకతీయ వంశ 22 వ వారసుడు మహారాజా కమలచంద్ర భంజ్ దేవ్ కాకతీయ మాట్లాడారు. భారతదేశంలో అన్ని ప్రాంతాలు బాగుండాలని గట్టిగా భావించే మోడీ ఆధ్వర్యంలో సబ్ క సాత్ సబ్ కా వికాస్ జరుగుతున్నదని చెప్పారు. అందుకు పెద్ద ఉదాహరణగా కరోనా సమయంలో రాజకీయ పార్టీలకు అతీతంగా ఉచితంగా కరోనా నివారణ వ్యాక్సిన్ పంపిణీని ఆయన ప్రస్తావించారు. బిజెపి ప్రభుత్వం మహిళా సంక్షేమ కోసం పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగా కట్టెల పొయ్యి మీద వంట చేయకుండా ఉజ్వల స్కీం కింద గ్యాస్ కనెక్షన్లు, రాజకీయ భాగస్వామ్యంలో భాగంగా 33 శాతం రిజర్వేషన్, స్వచ్ఛ భారత్ కింద మరుగుదొడ్లు కట్టించారని అన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద అర్హులైన పేదలందరికీ ఇళ్లు అందజేయడం జరుగుతుందన్నారు. సురక్షిత నీరు పై ప్రత్యేక శ్రద్ధ వహించి ఇంటింటికి మంచి నీరు అందజేయడం జరుగుతుందన్నారు. రైతుల ఇబ్బందులు మోడీ గారికి తెలుసని ఒక్క బటన్ నొక్కి రైతులందరికీ రుణాలు అందజేశారు అని తెలిపారు. నాలుగు రోజుల నుంచి ఇక్కడ ప్రచారంలో తిరుగుతున్న నా మిత్రుడు వినోద రావుకు ప్రజల నుంచి లభించిన స్పందన అపూర్వమన్నారు. వినోద్ రావుకు ఓటు వేస్తే మోడీ గారికి ఓటు వేసి నట్లేనని, ఆయనను ఆశీర్వదించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బిజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ... తనకు వేసే ఓటు అభివృద్ధికి, న్యాయానికి, ధర్మానికి వేసే ఓటు, పదేళ్ల నుంచి సామాజిక సేవ చేస్తున్న తాను మోడీ స్ఫూర్తితో రాజకీయాలకు వచ్చానని అన్నారు. సొంత గడ్డను అభివృద్ధి చేసి ఈ గడ్డ రుణం తీసుకోవాలన్న సంకల్పంతో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరం



ప్రశాంతంగా ఉన్నామంటే దేశ సురక్షిత, భద్రత కోసం మోడీ తీసుకున్న కృషి వల్లేనని చెప్పారు. అయోధ్య రామ జన్మభూమిలో భవ్యమైన రామ మందిర నిర్మాణంతో 500 ఏళ్ల హిందువుల కల సాకారమైందన్నారు. దేశం అభివృద్ధి పథంలో వెళ్తుంటే పదేళ్లలో ఖమ్మం ఏమైనా అభివృద్ధి జరిగిందా అని అన్నారు. నేను మోడీ సైనికుడిలా పనిచేసి ఢిల్లీ నుంచి నిధులు తీసుకొస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండళ్ల అధ్యక్షులు దనసరి శ్రీను,మేకల మల్లేష్ ప్రధాన కార్యదర్శి,నాయకులు కృష్ణ రాథోడ్, కల్తీ రాంప్రసాద్ అధికార ప్రతినిధి,శ్యామ్ రాథోడ్, డాక్టర్ శీలం పాపరావు, దొడ్డ అరుణ రాష్ట్ర గిరిజన అధికార ప్రతినిధి,కోటేశ్వరరావు, అజ్మీరా వీరన్న,బాణోత్ బాలు నాయక్, తురక తెలుగుదేశం నాయకులుపోలూరు రామారావు, కోటచారి ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి మాచర్ల క్రాంతి, టిడిపి, ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో మార్నింగ్ వాక్ చేస్తూ ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న నామ

**మధిర మే 9 ప్రజా జ్యోతి :** ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని నామా నాగేశ్వరరావు కోరారు ఈ సందర్భంగా ఉదయం నుంచి మధిర ప్రాంతాల్లోని పలు ప్రాంతాల్లోని వాకర్ స్విమ్మర్స్ సభ్యులను మార్నింగ్ వాక్ చేస్తూ కలుసుకొని వారితో ముఖాముఖి కార్యక్రమాన్ని నేరుగా నిర్వహించారు వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను గురించి ఆరా తీశారు అనంతరం ఆయన మాట్లాడుతూ 30 ఏళ్లుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాజకీయాల్లో ఉంటూ ప్రజాసేవ లో ఉన్నానని తెలిపారు అలానే తన తండ్రి పేరుతో నామ ముత్తయ్య ట్రస్ట్ పేరుతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని, గత రెండు పర్యాయాలుగా పార్లమెంట్ లో మాట్లాడే అవకాశం వచ్చిన ప్రతి సారి ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను లేవనెత్తి వాటి పరిష్కారానికి కృషి చేశా అన్నారు. పార్లమెంట్ లో మీ గొంతును వినిపించే నాకు మరో అవకాశం ఇవ్వాలని కారు గుర్తు పై ఓటేసి ఆశీర్వదించాలని కోరారు అనంతరం నగర పట్టణంలోని పలువురు ప్రముఖులను అపార్ట్మెంట్



వాసులను ప్రత్యేకంగా కలుసుకొని కారు గుర్తుపై ఓటు వేసి తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు కనుమూరి వెంకటేశ్వరరావు మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు పట్టణ కార్యదర్శి అరిగె శ్రీనివాసరావు బిక్కి ప్రసాద్ తదితర టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు

# మధిరలో కాంగ్రెస్ రోడ్ షో విజయవంతం

**మధిర మే 9 ప్రజా జ్యోతి :** ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రెడ్డి విజయాన్ని కోరుతూ మధురలో నిర్వహించిన రోడ్ షో కార్యక్రమం పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు హాజరవటంతో విజయవంతం అయింది ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తుంది. రిజర్వేషన్ రద్దు చేస్తుంది..ఇవే మనకు చివరి ఎన్నికలవుతాయి.మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కెసిఆర్ ప్రజలకు చేసింది ఏమిలేదు. కేసిఆర్ దోచుకున్న సొమ్ము పేదప్రజలకు పంచుతాం. కేసిఆర్ 12 సీట్లలో డిపాజిట్ తెచ్చుకుంటే గొప్పే. మీ ఓటు బీజేపీ కి వేసిన బిఆర్ఎస్ వేసిన బీజేపీకే వెళ్తుంది. జూన్ 6న రాహుల్ గాంధీ ప్రమాణస్వీకారం చేస్తున్నారు. రఘురామ్ రెడ్డి కి ఓటు వేస్తే అది రాహుల్ గాంధీ కి వేసినట్లే.. ఎన్నికల అనంతరం ప్రతి నియోజకవర్గం 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం అని అన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుత 10ఏళ్ళలో కెసిఆర్ ప్రజలకు చేసింది ఏమిలేదు రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల అప్పుల పాలు చేశారు. బీజేపీ, బిఆర్ ఎస్ గ్యాస్ ధరలు పెంచితే మేము కేవలం 500 కే ఇస్తున్నాం పెంక్షన్లు, జీతాలు నెలలో మొదటి వారంలోనే ఇస్తున్నాం. ప్రతి రూపాయి రూపాయి పోగేసి ప్రజలకు పంచుతాం దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజల ఆస్తులు కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలి అని అన్నారు

## నా గెలుపు ముదిరాజుల అభివృద్ధికి మలుపు

- ముదిరాజుల ఆత్మీయ సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర



**ఖమ్మం ప్రతినిధి మే 9 ప్రజా జ్యోతి :** తనను గెలిపించి, పార్లమెంట్ కు పంపిస్తే ముదిరాజుల అభివృద్ధి కి కృషి చేస్తానని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఖమ్మంలోని కోణార్క్ హోటల్లో కార్పొరేటర్ దోరేపల్లి శ్వేత ఆధ్వర్యంలో ముదిరాజులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో నామ నాగేశ్వరరావు గారు పాల్గొని మాట్లాడారు. తనకు ముదిరాజులతో బీసీ సోదరులతో మంచి అనుబంధం ఉందని చెప్పారు. తాను గెలిచిన తర్వాత వారి సమస్యలపై పార్లమెంట్ లో ప్రస్తావిస్తానని చెప్పారు. కేసీఆర్ బీసీ ల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని, జిల్లాకు చెందిన బీసీ వద్దిరాజు రవిచంద్రను రెండో సారి రాజ్యసభకు పంపించిన ఘనత కేసీఆర్ ది అన్నారు. ఇంకా ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, ముదిరాజ్ సంఘం నాయకులు డాక్టర్ కిషోర్ బాబు, పిట్టల నాగేశ్వరరావు, ఇతర ప్రముఖులు, కులం నుంచి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అసమర్థ కాంగ్రెస్ ను తరిమికొట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

పక్కా లోకల్ గా ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి ప్రజలతో మమేకమై ఉన్న నామ నాగేశ్వరావును మంచి మెజారిటీతో గెలిపించుకొని మళ్లీ పార్లమెంటు పంపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త పైనా ఉందని అన్నారు.కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు పై కాంగ్రెస్ ను నిలదీసి, ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని అన్నారు. నామ గెలిస్తే నిత్యం ప్రజల మద్యే ఉండి, ఏ కష్టమొచ్చినా ఆదుకుంటారని అన్నారు.కాంగ్రెస్ తప్పుడు వాగ్దానాలు నమ్మి మళ్లీ మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కూరాకుల నాగభూషణం, పగడాల నాగరాజు ,వీరు నాయక్ రాణి శంకర్, హరిప్రసాద్, వెంకటరమణ, పిన్ని కోటేశ్వరావు, గుత్తా రవి, లక్ష్మణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.





## అచ్చయ్య మృతి పార్టీకి తీరని లోటు.

**చింతకాని మే 9 ( ప్రజా జ్యోతి):** సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి. ప్రజా పక్షం చింతకాని నీరుడు అచ్చయ్య మృతి సిపిఐ పార్టీకి తీరని లోటని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి పేర్కొన్నారు చింతకాని మండల పరిధిలోని కొదుమూరు గ్రామంలో నీరుడు అచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందారు ఆయన మరణ వార్త తెలుసుకున్న సిపిఐ మండల పార్టీ అచ్చయ్య నివాసానికి వెళ్లి మృతదేహంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి మాట్లాడుతూ అచ్చయ్య పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని వార్డు సభ్యుడుగా గ్రామ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాడు అన్నారు అచ్చయ్య కుటుంబ సభ్యులకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు . నివాళులర్పించిన వారిలో పార్టీ మండల కార్యదర్శి పావులూరు మల్లికార్జున్ జిల్లా కౌన్సిల్ సభ్యులు కూచిపూడి రవి ఎంపీటీసీ నారపోగు హేమ నాగార్జున మాజీ సర్పంచ్ నక్కనబోయిన సుజాత కృష్ణ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి చల్లగుండ్ల వెంకటేశ్వర్లు నారపోగు శ్రీను, నీరుడు గోవిందరావు, రాంబాబు ఖాదర్ బాబు తదితరులు పాల్గొన్నారు

## సోనియాగాంధీ చొరవతో కోట్లాదిమందికి భృతి.



**కారేపల్లి, మే 9, ప్రజా జ్యోతి:** నిరుపేద కూలీలకు వంద రోజులు ఉపాధి కల్పించడానికి సోనియా గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం తీసుకువచ్చి కూలీలకు ఆర్థిక భరోసా కల్పించిందని, కోట్ల మంది కూలీలు లబ్ధిపొందుతున్నారని వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్ అన్నారు. గురువారం కారేపల్లి మండల పరిధిలోని పలు చెరువులలో జరుగుతున్న ఉపాధిహామీ పథకం కూలీలు పనిచేస్తున్న ప్రాంతానికి స్థానిక కాంగ్రెస్, టిడిపి, సిపిఐ ,సిపిఎంపార్టీ నాయకులతో కలిసి వెళ్లారు. కూలీల సమస్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను తూచా తప్పకుండా అమలుచేస్తుందని టిడిపి,సిపిఐ, సిపిఎం, జనసమితి బలపరుస్తున్న ఎంపీ అభ్యర్థి ఆర్ఆర్ఆర్‌ను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమములో రాష్ట్ర మహిళా నాయకురాలు పగడాల మంజుల, మండల పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, సహకార సొసైటీ చైర్మన్ దగ్గినేని శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు సూరపరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, బానోత్ దేవుల నాయక్ ,బానోత్ రామ్మూర్తి, సిపిఎం నాయకులు కొండ బోయిన నాగేశ్వరరావు, మండల పార్టీ కార్యదర్శి కె నరేందర్, సిపిఐ పార్టీ నాయకులు రామస్వామి, టిడిపి నాయకులు చిన్ని శ్రీనివాసరావు,గంగరబోయిన శ్రీనివాసరావు, బొగ్గారపు ముఖర్జీ, కొండలరావు, మైనార్టీ నాయకులు తాజుద్దీన్, మేదరి టోనీ, ఎస్ కే సైదులు, దమ్మలపాటి రాంబాబు, తోటకూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే నిరుపేదలకు లబ్ధి... ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి.

▫ పార్లమెంట్ అభ్యర్థికి అత్యధిక మెజార్టీ... మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి ▫ పలు కుటుంబాలు టిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లోకి చేరిక..

**సత్తుపల్లి మార్చి9బీ (ప్రజా జ్యోతి) ఆర్‌సి :** రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటికి నిలబడిన అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి కేంద్రంలో బిజెపి పాలనను అంతమందించాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు... గురువారం పట్టణంలోని నాలుగో వార్డ్ లో పలు కుటుంబాలను టిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గడపగడపకు కాంగ్రెస్ కరపత్రాలను పంచుతూ సంక్షేమ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ తోనే నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందని, ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజులకే సంక్షేమ ఫలాలు పేదలకు విరివిగా అందుతున్నాయని రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో అత్యధిక మెజారిటీ నిచ్చి నరేంద్ర మోడీనీ గద్దె దించాలని... కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ వస్తే ప్రజలకు లబ్ధి



చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాష, గాదె చెన్నారావు, కొప్పుల నరేందర్ రెడ్డి ,మందపాటి ముత్తారెడ్డి, పద్మజ్యోతి, దూదిపాల రాంబాబు ,తోట సుజల రాణి ,చారి ,రవీందర్ రెడ్డి ,లతోపాటు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రత్యేక కమిషనర్ షఫీ ఉల్లా



**ఖమ్మం ప్రతినిధి మే 9 ప్రజా జ్యోతి :** రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక కమీషనర్ షఫీ ఉల్లా గురువారం జిల్లాలో పర్యటించి, ఉపాధి హామీ పనులను క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన కొణిజర్ల మండలం చిన్న గోపతి, పెద్ద మునగాల గ్రామపంచాయితీల నందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద జరుగుతున్నా చెరువుల పూడికతీత పనులను పర్యవేక్షించి, కూలీలతో మాట్లాడారు. ఎర్రుపాలెం మండలం ఎర్రుపాలెం గ్రామపంచాయితీ నందు న ర్సరీ పనులను తనిఖీ చేశారు. ఎర్రుపాలెం మండల కార్యా లయంలో ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులుతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఎర్రుపాలెం, తిరుమలాయపాలెం మండలలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ కొరకు ఎంపిక చేసిన ప్లాస్టిక్ వెస్ట్ మెనేజ్మెంట్ యూనిట్ బిల్డింగ్ లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ ఆర్. సన్యాసయ్య, అదనపు డిఆర్డీఓ (ఇజిఎస్) బి. శిరిష, ఏపిడి సి.హెచ్. శ్రీనివాసరావు, ఎంపిడివో లు, ఎంపిఓ లు, ఇ.జి.యస్. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రావుట్ల సత్యనారాయణ దంపతులకు సన్మానం

**బోనకల్, మే 09, ప్రజా జ్యోతి:** ఎన్టీఆర్ శత జయంతి వేడుకల సందర్భంగా వైరా మండలం ఉప్పలమడక గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు పారుపల్లి సురేష్ వారి తల్లిదండ్రులు జ్ఞాపకార్థం పారుపల్లి సుబ్బయ్య తులిసమ్మ మెమోరియల్ ట్రస్ట్,ఎన్టీఆర్ ట్రస్ట్ ల తరఫున రెండు తెలుగు రాష్ట్రాలలోని తెలుగుదేశం పార్టీలో సుదీర్ఘకాలం పనిచేసిన సీనియర్ నాయకులను సన్మానిస్తున్న సందర్భంగా గురువారం బోనకల్ కు చెందిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రావుట్ల సత్య నారాయణ పద్మావతి దంపతులను శాలువాతో సన్మానించి మెమొంటో అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా పారుపల్లి సురేష్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుండి పా ర్టీలో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి రావుట్ల సత్యనారాయణ ఎంత కృషి చేశారని, ఈరోజు మా ట్రస్ట్ తరఫున వారిని సన్మానించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రావుట్లకి భవిష్యత్తులో మరెన్నో పదవులు రావాలని,పార్టీకి మరింత సేవ చేయాలని ఆకాంక్షిచారు.







## ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్ కొరకు స్థల పరిశీలన

### గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ షఫీ ఉల్లా

**తిరుమలాయపాలెం, మే 9, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్ మండలాల్లో సేకరించిన ప్లాస్టిక్ ను రీసైక్లింగ్ చేయుట కొరకు ప్లాస్టిక్ కలెక్షన్స్ సెంటర్ కు తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ఎస్టీ లేడీస్ హాస్టల్ ప్రక్కన ఉన్న పాత ఉపయోగం లో లేని ప్రాథమిక పాఠశాలను సందర్శించినారు ఇట్టి బిల్డింగ్ ను ప్లాస్టిక్ కలెక్షన్ సెంటర్‌కు ఉపయోగ పడుతుందేమోనని పరిశీలించారు. తిరుమలాయపాలెం ఖమ్మం రూరల్ మండలం లో సేకరించిన ఉపయోగంలో లేని ప్లాస్టిక్ ను కలెక్ట్ చేసి రీ సైక్లింగ్ యూనిట్‌నిర్మించుట కోసం పరిశీలించారు ఈ కార్యక్రమంలో అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ శిరీష, యంపిడిఓ శేషాద్రి, యంపిఓ రాజేశ్వరి, అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకట రాజు, జిల్లా ఎస్ బిఎం కొ ఆర్డినేటర్స్ అనూప్, జకరియా, ఏ.పి.ఓ నరసింహారావు, టి.ఏ లు శ్రీనివాస్, మనోహర్ రావు, వెంకటేశ్వర్లు, మోహన్ రావు, సురేష్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సునీత, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్ర బృందాలు తమ విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలి జిల్లా ఉపాధికల్పన అధికారి కె శ్రీరామ్

**ఖమ్మం ప్రతినిధి మే 9 ప్రజా జ్యోతి.:** ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పారదర్శకంగా సజావుగా జరిగేలా, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల బృందాలు తమ విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలని జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్ అన్నారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో గురువారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్ బృందాల అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలు, పరిశీలించాల్సిన విషయాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు లోబడి నిర్వర్తించాల్సిన విధులు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లలో చేయాల్సిన ఏర్పాట్లపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు మాట్లాడుతూ, గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్ కేంద్రాలలో ఏలాంటి సమస్యలు లేకుండా డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ ప్రక్రియ సాఫీగా జరిగేలా చూసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ టీం లు అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రిసైడింగ్ అధికారులకు అందించాల్సిన పోలింగ్ మెటీరియల్ బ్యాగ్ ను చెక్ లిస్ట్ తో సహా ముందుగా సిద్ధం



చేసుకోవాలన్నారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ల సిబ్బందికి కౌంటర్లు ఏ విధంగా ఉండాలన్న దానిపై పూర్తి అవగాహన కల్పించారు. ఆయా అధికారులు ఇచ్చిన సూచనలు విధిగా పాటించాలని స్పష్టం చేశారు. రిసెప్షన్ కౌంటర్ ఇన్చార్జి మెటీరియల్ , డాక్యుమెంట్స్ కు సంబంధించిన అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి తీసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో సెక్టార్ వారిగా ఈవీఎం, పోల్ మెటీరియల్ పంపిణీ చేయాలని, రిసెప్షన్ సెంటర్లలో కౌంటర్ వారీగా తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ టీంలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ నోడల్ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, సహాయ జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు మదన్ గోపాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

**చింతకాని. మే 9 ప్రజా జ్యోతి :** ఖమ్మం కాంగ్రెస్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా సిపిఐ, సిపిఎం పార్టీలు బలపరిచిన శ్రీ రామసహాయం రఘురామిరెడ్డిని విజయాన్ని కాంక్షిస్తూ గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా సీతంపేట గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ ఈనెల 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో శ్రీ రామ సహాయం రఘురామిరెడ్డి గారిని అత్యధికత మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు,ఎంపీటీసీ నారపోగు యాకోబు, మాజీ సర్పంచులు నారపోగు కొండలరావు, నారపోగు కోటయ్య, శాఖ అధ్యక్షులు కొత్తపల్లి బసవయ్య మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు



---

# బిజెపి గెలిస్తే.. రాజ్యాంగం రద్దు

**మతతత్వ బిజెపిని ఓడించ ఇండియా కూటమిని గెలిపించాల ▫ సిపిఐ (యం.యల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా**




**ఖమ్మం మే 9 ప్రజా జ్యోతి :** పార్లమెంట్ ఎన్నికల్లో మళ్లీ బిజెపి గెలిస్తే రాజ్యాంగాన్ని రద్దు చేసే ప్రమాదం ఉందని సిపిఐ (యంయల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా అన్నారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నూనవత్ వీరునాయక్ తో కలిసి రమేష్ రాజా మాట్లాడారు. బిజెపి 400 సీట్లు గెలిపించాలని అడుగుతుందని, 2/3 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించారని చెప్పారు. ఓటమి భయంతో మోదీ అసహనంతో మాట్లాడుతూ విద్వేషాలను రెచ్చగొడుతున్నారని, ఆయనపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్యామ్యాన్ని గౌరవించని పార్టీ బిజెపి అని అన్నారు. దేశాన్ని మతరాజ్యంగా మార్చేందుకు మోదీ, బిజెపి, ఆర్ఎస్ఎస్ కుట్ర జేస్తోందని విమర్శించారు. మనుస్మృతిని అమలుచేయాలని చూస్తోందని, ప్రజల మధ్య చీలిక తీసుకోచ్చి లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తుందని తెలిపారు. 10 ఏండ్లకాలంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలు చేసిందని, దేశ సంపదను, సహజ వనరులను అదానీ అంబానీలకు దోచి పెట్టిందని తెలిపారు. అవినీతి, నిరుద్యోగం, ధరలు పెరిగిపోయాయని, సామాన్య ప్రజానీకం బతకలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎస్సీ, ఎస్టీ అణగారిన ప్రజలపై దాడులు పెరిగాయని, మహిళకు రక్షణ లేదని, సామాజిక న్యాయం ఎండమావిగా మారిందని చెప్పారు. 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందని, వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకువచ్చిందని గుర్తు చేశారు. ఆర్థిక సూచిలో 111 స్థానంలో భారత్ ఉందని, మోదీ పాలనలో 30 కోట్ల మంది నిరుపేదలు పెరిగారని, పేదరికం నుంచి విముక్తి కాలేదని తెలిపారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం కనీసం 10 లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని తెలిపారు, అదనంగా ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేశారని, వందలాది పరిశ్రమలు మూతపడ్డాయని, కోత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేయలేదన్నారు. ప్రశ్నించే గొంతుక లను అణచివేశారని, ప్రతిపక్ష నాయకులపై ఎన్నికల సమయంలో కేసులు పెట్టి జైలులో పెట్టారని దుయ్యబుట్టారు. దేశంలో ఇండియా కూటమి ఏర్పాటులో సిపిఐ (యంయల్) లిబరేషన్ కీలకపాత్ర పోషించిందని అన్నారు. దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడేందుకు, ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టేందుకు, ప్రజల హక్కులను కాపాడేందుకు ఇండియా కూటమిని గెలిపించాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో 17 సీట్లలో ఇండియా కూటమి (కాంగ్రెస్) ను బలపరుస్తున్నామని తెలిపారు. ఫాసిస్టు శక్తులను ఓడించి గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు బానోత్ శ్రీను, దిగజర్ల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



# నేడు ప్రారంభమైన సాయినాధుని వార్షికోత్సవాలు.

**భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలి.**

**సాయినాథ భక్త బృందం.**

**కారేపల్లి,మే 09, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి బీసీకాలనీలో గల సాయిబాబా ఆలయంలో సాయినాథ స్వామి వారి 25వ వార్షికోత్సవాలు సాయిబాబా భక్త మండలి ఆధ్వర్యంలో నేడు శుక్రవారం నుంచి ఘనంగా ప్రారంభం కానున్నాయని భక్త బృందం గురువారం విలేకరులతో తెలిపారు. వారి సందర్భంగా మాట్లాడుతూ వేద పండితులు నాగసాయి శర్మ ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు జరిగే ఈ వార్షికోత్సవాల మొదటి రోజైన శుక్రవారం మంగళ తోరణం కట్టుట,గణపతి పూజ, పుణ్యాహవాచనం,రక్షా బంధనం,దీక్షాధారణ, ఋత్విక్ వరణ,పంచగవ్యప్రాసన,మృత్సంగ్రహణం, అంకురారోపణ,అఖండ దీపస్థాపన వంటి కార్యక్రమాలతో వార్షికోత్సవాలు ప్రారంభం కానున్నాయి.తమ గోత్రనామాలతో ఈ వార్షికోత్సవంలో పూజలు చేయించు కోదలచిన భక్తులు రూ.116 తో తమ పేరును, కుటుంబ సభ్యుల పేర్లతో నాగ సాయి శర్మను సంప్రదించా లన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని,స్వామివారి తీర్థ ప్రసా దములు స్వీకరించి,ఆ సాయినాధుని కృపకు పాత్రులు కావల సిందిగా భక్త మండలి సభ్యులు కోరారు.

# కారేపల్లి లో విద్యుత్ భద్రతా వారోత్సవాలు.

**కారేపల్లి, మే 9 ప్రజా జ్యోతి:** వినియోగదారులు విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని కొత్త లింగాల ఏడీఈ వై.వి. ఆనంద కుమార్ అన్నారు. గురువారం కారేపల్లి, చీమలపాడు కొత్త లింగాల ఆఫీసులలో విద్యుత్ భద్రతా వారో త్సవాల్లో భాగంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో ఆయన మాట్లాడారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి ఏఈలు కారేపల్లి విజయ్ కుమార్, చీమలపాడు రామకృష్ణ, సబ్ ఇంజనీర్ చీమలపాడు శరత్ కుమార్ ద్యుత్ శాఖ సిబ్బందిలు పాల్గొన్నారు. విద్యుత్ ప్రమాదాలను నివారించుటకు కారేపల్లి (కారేపల్లి) మండలంలో వచ్చిన భారీ వర్షాలు, ఈదురు గాలులకు ఎక్కడైనా విద్యుత్ వైర్లు తెగిన, స్తంభాలు విరిగిన, వెంటనే సమీప సబ్ స్టేషన్‌కు లేదా టోల్ ఫ్రీ నెంబర్ కు తెలపాలని విద్యుత్ అధికారులు కోరుతున్నారు.,కారేపల్లి సబ్ స్టేషన్-949107 5371,భాగ్యనగర్ సబ్ స్టేషన్ -9346469893, చీమలపాడు సబ్ స్టేషన్-9491074689, ఇల్లందు సబ్ స్టేషన్-94910 75367, టోల్ ఫ్రీ -18004250028 -1912, 94408 11525





## 41వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి విజయానికి కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం

**ఖమ్మం మే 9 ప్రజాజ్యోతి:** ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం 41వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మియా బాయ్, చెరుకూరి వీరభద్రం, సాదు బాయ్, బూత్ మహిళా అధ్యక్షురాలు కాంపాటి మౌనిక ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి విజయానికి కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూతు అధ్యక్షులు నరేష్, 41వ డివిజన్ బూత్ జనరల్ సెక్రెటరీ గంటల వినోద్ దొర, మహిళ జనరల్ సెక్రెటరీ కారుమంచి సుక్కమ్మ, మహిళ ప్రచార కార్యదర్శి హబెద బీ, రమాదేవి గౌడ్, పెనుగురు వెంకటమ్మ, చిత్రం ప్రసాద్, చన్నీళ్ల నాగరాజ్, అక్బర్ సాహెబ్, అజీద్, టంబుల్ పెద్ద అబీద, చిన్న అబీద, గంటల రమాదేవి, దుర్గ భవాని, సీతమ్మ, జయమ్మ , చిత్రం వెంకటమ్మ, సుశీల, సుజాత, మాధవి, కుక్కల నర సింహా రావు, రాణి, ములకలపల్లి కృష్ణ, యాకోబ్, నరేష్, కుక్కల కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే కందాళకు బిగ్ షాక్..

- కాంగ్రెస్ గూటికి కందాళ రైట్ హ్యాండ్
- బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పిన రాజుపేట ఎంపీటీసీ
- కండువా కప్పి స్వాగతం పలికిన పొంగులేటి

**కూసుమంచి మే 9 ప్రజా జ్యోతి :** పాలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కి కూసుమంచి మండలంలో బిగ్ షాక్ తగిలింది. ఆయన రైట్ హ్యాండ్ గా ఉన్న సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు, రాజుపేట నివాసి, రాజుపేట ఎంపీటీసీ మోదుగు వీరభద్రం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఇటీవలే మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ముఖ్య అనుచరులైనా ఎంపీపీ బానోతు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కంచర్ల పద్మారెడ్డి, ఎంపీటీసీలు, తాజా మాజీ సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీలో చేరగా, ఈ రోజు ఎంపీటీసీతో పాటు ఉప సర్పంచ్ కూడా పార్టీలో చేరడంతో కూసుమంచి మండలంలో బీఆర్ఎస్ కు బిగ్ షాక్ తగిలింది. కూసుమంచి మండలంలోని పెరిక సింగారం రాజుపేట రాజుపేట బజార్ ఎంపీటీసీ సభ్యులు రాజుపేట గ్రామ ఉపసర్పంచ్ ఉప్పల వీరభద్రం కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్,సి డి సి మాజీ చైర్మన్ జూకూరు గోపాలరావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, బజ్జూరు వెంకటరెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షులు చాట్ల పరశురాం తదితరులు పాల్గొన్నారు



# బీసీల మద్దతు కాంగ్రెస్ పార్టీకే

- నారాయణవరపు శ్రీనివాస్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు
- మోడేపల్లి కృష్ణమాచారి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**ఖమ్మం మే 9 ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం నగరంలోని ప్రెస్ క్లబ్ లో గురువారంనాడు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ...గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఈ రాష్ట్రంలో అధికారంలోకి తీసుకు రావడానికి అహర్నిశలు కష్టపడిన నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఏదైతే ఆనాడు తెలంగాణ రాష్ట్రం వస్తే ఈ రాష్ట్రంలో చదువుకున్న ప్రతి విద్యార్థికి ఉద్యోగం వస్తుంది అని ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి పేద ,బడుగు, బలహీన వర్గాల కుటుంబాలకి ఒక భరోసా దొరుకుతుందని ఆనాడు స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో 1200 మంది తెలంగాణ బిడ్డలు ఆత్మ బలిదానాలు చేసుకుంటే వారి యొక్క త్యాగాల పునాదుల మీద ఈ రాష్ట్రం ఏర్పడింది అని వారు అన్నారు. కానీ గడిచిన పది సంవత్సరాలు కెసిఆర్ మాయమాటలతో దళితులను, గిరిజనులను, బీసీలను, ఉద్యోగులను,తెలంగాణ ఉద్యమకారుల్ని మోసం చేశారని కెసిఆర్ మాటలకు బంగపడ్డ తెలంగాణ సమాజం కేసిఆర్ కోటను బద్దలు కొట్టి ప్రజా సంక్షేమ పరిపాలనందించే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని ఆయన తెలిపారు గతంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34% రాజకీయ రిజర్వేషన్లు అమలు చేస్తే టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దానిని కేవలం 18 శాతానికి తగ్గించిందని దాంట్లో భాగంగానే గత స్థానిక సంస్థల ఎన్నికల్లో ఖమ్మం జిల్లాకి కేవలం 9% మాత్రమే రిజర్వేషన్ అమలు చేశారని దాని ద్వారా అన్ని అర్హతలు ఉన్నటువంటి ఖమ్మం జిల్లా బీసీ నాయకులకు అవకాశలు రాలేదని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే జరగబోయే జనాభా లెక్కల్లో కులాలు వారిగా లెక్కలు తీస్తామని ప్రకటించిన నేపథ్యంలో ఆ పార్టీకి సంపూర్ణమైనటువంటి మద్దతు ప్రక టించినట్టుగా వారు తెలిపారు కాబట్టి ఖమ్మం జిల్లా బీసీ ప్రజానీకం ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘు రామిరెడ్డికి మద్దతుగా నిలిచి అత్యధిక మెజార్టీతో పార్లమెంటుకు పంపాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూడేపల్లి కృష్ణమాచారి మాట్లాడుతూ చట్టసభల్లో బీసీల రిజర్వేషన్ కోసం ఆర్ కృష్ణయ్య నాలుగు దశాబ్దాలుగా సుదీర్ఘ పోరాటాలు నిర్వహిస్తున్నారని అయినప్పటికీ భారతీయ జనతా పార్టీ ఇప్పటికీ ఆ దిశగా ఆలోచన చేయలేదని అటువంటి బీసీల వ్యతిరేక పార్టీని రానున్న రోజుల్లో బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నలమాస సుగుణ, ఖమ్మం నగర అధ్యక్షులు గద్దె రామ్మోహన్ వెంకటరామయ్య ప్రధాన కార్యదర్శి కేతనబోయి నాగేశ్వరరావు తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చుల పద్మ చారి,జిల్లా నాయకులు మోడేపల్లి వెంకటాచారి, పులుసు అశోక్, రమేష్ పాల్గొన్నారుపాల్గొన్నారు.

# మతతత్వ పార్టీ బిజెపిని ఓడించాలి

- రాజ్యాంగాన్ని ప్రసాదించేంది కాంగ్రెస్
- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి
- కాంగ్రెస్ రాష్ట్ర నాయుకులు పిడమర్తి రవి, వక్కలగడ్డ సోవుచంద్రశేఖర్



**ఖమ్మం, మే 9 ప్రజా జ్యోతి:** మతోన్మాద పార్టీ బిజెపిని ఈ ఎన్నికల్లో ఓడించి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయుకులు పిడమర్తి రవి, వక్కలగడ్డ సోమ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని ప్రసాదించి బహుజనులకు రిజర్వేషన్లు, హక్కులను కల్పించింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. దళితులు, గిరిజనులు, మైనార్టీలకు, బహుజనులకు హక్కుల్లేకుండా చేయాలని బిజెపి చూస్తోందన్నారు. మనువాద పార్టీ బిజెపికి ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు కృష్ణ మాదిగ మద్దతు ఇవ్వడాన్ని ఖండించారు. పదేళ్లు కేంద్రంలో అధికారంలోకి ఉండి ఎస్‌సి వర్గీకరణ చేయకుండా కాలయాపన చేసిన బిజెపిని ఓడించాలన్నారు. మాదిగలకు సరైన ప్రాధాన్యత ఇస్తామని సిఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. ఖమ్మం పార్లమెంట్‌లో మూడు లక్షలకు పైగా మాదిగలు ఉన్నారన్నారు. గెలుపోటములను ప్రభావితం చేసే స్థాయిలో మాదిగ జనాభా ఉందన్నారు. రాబోయే రోజుల్లో ఖమ్మం జిల్లాలో మాదిగలకు రాజకీయంగా న్యాయం చేస్తామని సిఎం చెప్పారన్నారు. అందుకే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి కి ఓటు వేసి గెలిపించి పార్లమెంట్‌లో ఎస్‌సి వర్గీకరణ జరిగేందుకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డ యాదయ్య, మహా ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ముత్తపాక నర్సింహారావు, మాదిగ జెఏసి రాష్ట్ర నాయకులు మోదుగు జోగారావు, తెలంగాణ దళిత బహుజన సమితి రాష్ట్ర కన్వీనర్ గజ్జెల్లి మల్లిఖార్జున్, మాదిగ విద్యార్థి ఓయూ జెఏసి ప్రెసిడెంట్ జోగు గణేష్, కాంగ్రెస్ మధిర నాయకులు బొబ్బిళ్లపాటి బాబూరావు, తెలంగాణ మాదిగ విద్యార్థి జెఏసి రాష్ట్ర కన్వీనర్ మీసాల మహేష్, ఓయూ జెఏసి విద్యార్థి నాయకులు దేవరకొండ నరేష్, మాదిగ జెఏసి రాష్ట్ర నాయకులు మురళీ, ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**లక్ష్మీదేవిపల్లి జెడ్పీటీసీని కండువా కప్పిన మంత్రి పొంగులేటి**

**ఖమ్మం మే 9 ప్రజా జ్యోతి:** వివిధ పార్టీలకు చెందిన అనేక మంది ప్రజాప్రతినిధులు, నాయకులు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి మంత్రి పొంగులేటి సమక్షంలోగురువారం చేరారు. ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో లక్ష్మీదేవిపల్లి మండల జెడ్పీటీసీ మేరెడ్డి వసంత, ప్రశాంతినగర్ ఎంపీటీసీ ముక్కెర శిరీషాలతో పాటు తాజా మాజీ సర్పంచ్ లు, వార్డు మెంబర్లు, మైనారిటీ నాయకులు, సినీయర్ పార్టీ నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ లో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి మే 9 ప్రజాజ్యోతి:** తెలుగుదేశం పార్టీ ఖమ్మం నియోజకవర్గం ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేయడం జరిగింది ముఖ్యంగా ఈ సమావేశంలో ఈ నెల 13 జరగనున్న లోకసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయము రఘురాం రెడ్డి కి మద్దతు ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది వారి గెలుపు కోసం ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యి కాంగ్రెస్ పార్టీకి గత అసెంబ్లీ ఎన్నికలలో మద్దతి ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈసారి జరగబోయే లోకసభ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని అభ్యర్థించడం జరిగింది అందుకు సమావేశం ముక్తకంఠంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డికి మద్దతు ఇవ్వడానికి నిర్ణయించడమైనది ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి వెంకటేశ్వర్లు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి గుత్తా సీతయ్య ఖమ్మం నగర అధ్యక్షుడు వడ్డెం విజయ్ జిల్లా నాయకులు మండిపూడి శ్రీనివాసరావు నగర ప్రధాన కార్యదర్శిలు ప్యారిస్ వెంకన్న గుండె పిన్ని నాగేశ్వరావు నాగండ్ల మురళి కటిక నారాయణ వాసిరెడ్డి భాస్కర్ రావు మేకల సత్యవతి కందిబండ నరసింహారావు తోపాటుగా ఖమ్మం నగరంలోని అన్ని డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రఘునాధపాలెం మండలంలోని తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# బాధిత కుటుంబాలను ఆదుకోవాలి : సిపిఐ

**ఖమ్మం రూరల్ మే 9 ప్రజా జ్యోతి:** గుదిమళ్ల వద్ద యేటిలో పడి మృతి చెందిన పిల్లల కుటుంబాలను ఆదుకోవాలని సిపిఐ విజ్ఞప్తి చేసింది. గురువారం ఈతకు వెళ్లి మృతి చెందిన లోకేష్, హరీష్, గణేష్ మృతదేహాలను సిపిఐ నాయకులు బాగం హేమంతరావు, పోటు ప్రసాద్, ఎస్ కె జానిమియా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి మృతుల కుటుంబాలను ఓదార్చారు. లోకేష్, హరీష్ ల తల్లిదండ్రులు ఆముదాల చిరంజీవి, లక్ష్మి సిపిఐ నేతలను చూసి బోరున విలపించారు. చిరంజీవి ఆటో డ్రైవర్గా ఏఐటియుసిలో చురుకైన కార్యకర్తగా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ చిరంజీవి కుటుంబం రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబమని అలాగే గణేష్ తల్లి బానోత్ కళావతి భర్త మృతి చెందిన కాయ కష్టం చేస్తూ కుమారున్ని చదివించుకుంటుందని అతనిపై ఆశలు పెంచుకుందని ఈ రెండు కుటుంబాలను ప్రభుత్వం అదుకోవాలన్నారు. ఒక్కొక్కరికి రూ. 10 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వ పరంగా కుటుంబాన్ని ఆదుకునేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. మృతుల కుటుంబాలు, బంధువుల రోదనలతో ఆసుపత్రి మారుమ్రోగింది..

# గెలిపించండి ముగ్గురు మంత్రులతో నేను ఖమ్మానికి సేవ చేస్తా రామ సహాయం



**ఎర్రుపాలెం, మే 9, ప్రజాజ్యోతి:** మండలంలో కాంగ్రెస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామ్ సహాయం రఘురామిరెడ్డి గెలుపు కోరుతూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి , విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రచారం చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద గోపవరం అడ్డరోడ్డు దగ్గరుండి ఎరుపాలెం రింగ్ సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లి కాలర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన ఎర్రిపాలెం రింగ్ సెంటర్లో ఎన్నికల ప్రచారాన్ని ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూ బీజేపీ ఆద్వర్యంలో నరేంద్ర మోడీ నేతృత్వంలో నడుస్తున్న ప్రస్తుత కేంద్రప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రకృతి వనరులను కార్పోరేట్ సంస్థలకు, ప్రయివేటు పెట్టుబడిదారీ వ్యక్తులకు దారాదత్తం చేస్తూ మతోన్మాద పాలన సాగిస్తుంది అని, మళ్ళీ మోడీ గెలిస్తే ప్రజాస్వామ్యానికే ప్రమాదం పొంచి ఉందని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఆద్వర్యంలో మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గత ప్రభుత్వం వాగ్దానాలు, ప్రాజెక్టుల పేరుతో కోట్లు కొల్లగొట్టారు అని ఎద్దేవా చేసారు. ఈ ప్రాంతంలోనే ఉండి ఈ ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. మా కుటుంబ నేపధ్యం కాంగ్రెస్ రాజకీయ నేపధ్యం మే అని అన్నారు. ఈ ప్రచారంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సేవ బీఆర్ ఎస్, బీజేపీ లు జన సంక్షేమాన్ని మరిచాయని విమర్శించారు. పదేళ్ళు పాలించినప్పటికీ ఏమీ చేయలేదని అన్నారు. వాళ్లు దోచుకోవడమే సరిపోయిందని, కేసీఆర్ ఏడు లక్షల కోట్ల అప్పుల భారం వేసి పోయాడని అన్నారు. ఖమ్మం కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రామ్ సహాయం రఘురామిరెడ్డికి అవకాశం ఇచ్చి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క మాట్లాడుతూ నాకంటే ఎక్కువ మెజారిటీ అందించాలి. అసెంబ్లీ ఎన్నికలప్పుడు తాను పోటీ చేయగా. నియోజకవర్గ ప్రజలు ఎంతగానో ఆదరించి, మంచి విజయాన్ని అందించారని.. అంతకు మించిన మెజారిటీని ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డికి అందించాలని పిలుపునిచ్చారు. కొద్దికాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో చేసిందని, ఎన్నికల కోడ్ ముగిశాక మిగతా పనులన్నీ పూర్తి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామ గ్రామాన విస్తృతంగా పర్యటించి రఘురాం రెడ్డి భారీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువాల దుర్గ ప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మండల సిపిఎం కార్యదర్శి దివ్వెల వీరయ్య, డాక్టర్ రాంబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మధిరలో కాంగ్రెస్ రోడ్ షో విజయవంతం

**మధిర మే 9 ప్రజా జ్యోతి:** ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రెడ్డి విజయాన్ని కోరుతూ మధురలో నిర్వహించిన రోడ్ షో కార్యక్రమం పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు హాజరవటంతో విజయవంతం అయింది ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తుంది. రిజర్వేషన్ రద్దు చేస్తుంది..ఇవే మనకు చివరి ఎన్నికలవుతాయి.మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కెసిఆర్ ప్రజలకు చేసింది ఏమిలేదు. కేసిఆర్ దోచుకున్న సొమ్ము పేదప్రజలకు పంచుతాం. కేసిఆర్ 12 సీట్లోలో డిపాజిట్ తెచ్చుకుంటే గొప్పే. మీ ఓటు బీజేపీ కి వేసిన బిఆర్ఎస్ వేసిన బీజేపీకే వెళ్తుంది. జూన్ 6న రాహుల్ గాంధీ ప్రమాణస్వీకారం చేస్తున్నారు. రఘురామ్ రెడ్డి కి ఓటు వేస్తే అది రాహుల్ గాంధీ కి వేసినట్లే.. ఎన్నికల అనంతరం ప్రతి నియోజకవర్గం 3500 ఇందరమ్మా ఇల్లు మంజూరు చేస్తాం అని అన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుత 10ఏళ్ళలో కెసిఆర్ ప్రజలకు చేసింది ఏమిలేదు రాష్టాన్ని 7 లక్షల కోట్ల అప్పుల పాలు చేశారు. బీజేపీ, బిఆర్ ఎస్ గ్యాస్ ధరలు పెంచితే మేము కేవలం 500 కే ఇస్తున్నాం ఫెంక్షన్లు, జీతాలు నెలలో మొదటి వారంలోనే ఇస్తున్నాం. ప్రతి రూపాయి రూపాయి పోగేసి ప్రజలకు పంచుతాం దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజల ఆస్తులు కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలి అని అన్నారు ఎంపీ అభ్యర్థి రఘురామిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 140 రోజుల్లోనే 5 గ్యారంటీలు అమలు చేసింది. కెసిఆర్ 7లక్షల కోట్లు పాలు చేశాడు. నాకు ఓటు వెయ్యండి ఖమ్మం జిల్లా అభివృద్ధికి అవకాశం ఇవ్వండి అని ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుపై భారీ ఓట్లను వేసి తనను గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు



## ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం

**తిరుమలాయపాలెం, మే 9, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలంలోని కాకరవాయి గ్రామంలో గురువారం మిత్రపక్షాల బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర మహిళా కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దినేని బేబీ స్వర్ణకుమారి ఆదేశా అనుసారం కాకరవాయి గ్రామంలో రామ సహాయం రఘురాం రెడ్డి హస్తం గుర్తుకు ఓట్లేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, ఉమ్మడి ఖమ్మం జిల్లా టెలికం సలహా మండలి మాజీ సభ్యులు ఉప్పునూతల నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ బుద్ధ వంశీకృష్ణ, మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి సరిత, ప్రముఖ వ్యాపారవేత్త బుద్ధ కనకయ్య, కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, గూడూరు ఉపేందర్, వేదం హరిహర కుమార్, పల్లా వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపితోనే ప్రజా సంక్షేమం తాండ్ర విజయానికి ఇంటింటి ప్రచారం

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి నరేందర్ రావు**

**తిరుమలాయపాలెం, మే 9, ప్రజా జ్యోతి :** ప్రజా సంక్షేమం బిజెపితో సాధ్యమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి నరేంద్రరావు అన్నారు గురు వారం మండల పరిధిలో ని జోగులపాడు గ్రామంలో బిజెపి శ్రేణులు ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు విజయాన్ని ఆకాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం విస్తృతంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి సాధించిన విప్లవమాత్మక విజయాలు సంక్షేమ పథకాలే బిజెపిని గెలిపిస్తాయని ప్రజలందరూ బిజెపి పైన మోదీ పైన పూర్తి విశ్వాసంతో ఉన్నారని ఆయన అన్నారు మరోసారి నరేంద్ర మోదీ నాయకత్వంలో బిజెపి అధికారంలోకి రావటం పక్క ఖాయమన్నారు దేశంలో ఉగ్రవాదం పేదరికం ని రూపుమాపాలంటే భారత ప్రధానిగా నరేంద్ర మోడీ ఉండాలన్నారు ప్రతి ఓటరు కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి తాండ్ర వినోదరావును అత్యధిక మెజార్టీతో గెలిపించి ఖమ్మం నుంచి పార్లమెంటుకు పంపించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ రెడ్డి జిల్లా నాయకులు నాయకులు బోడ రాజారాం మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ మండల పిఆర్ఓ ఇందూరి మహేష్ బూత్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ గుండె పొంగు మహేష్ లింగన్న బూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

- ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద రావు
- డిప్యూటీ సిఎం ఇలాకాలో బిజెపి జెండా రెపరెపలు
- బిజెపి అభ్యర్థికి మధిర చరిత్రలో కనీవినీ ఎరగని స్వాగతం
- పెద్ద ఎత్తున మద్దతు తెలిపిన టిడిపి ఎంఆర్పిఎస్ జనసేన



**మధిర మే 9 ప్రజా జ్యోతి :** బిజెపి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ఎన్నికల ప్రచారంలో భాగంగా మధిర పట్టణంలో బిజెపి ,తెలుగుదేశం,ఎమ్మార్పీఎస్ జనసేన కలిసి చేపట్టిన రోడ్ షోలో టీడీపీ ఖమ్మం పార్లమెంటరీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథంతో కలిసి తాండ్ర వినోద్ రావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి రోడ్ షో ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా సెంటర్లో అశేషంగా హాజరైన ప్రజలను ఉద్దేశించి తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ , తెలుగుదేశం పార్టీ పెద్దలు సోదరులు మాకు అడుగడుగునా మద్దతు తెలుపు తున్నందుకు ధన్యవాదాలు అని మేము కూడా దేశాభివృద్ధికి మావంతు ఏదైనా చేసి మా దేశభక్తిని చాటుతాం అని అన్నారు మన విజినరీ చంద్రబాబు నాయుడు ఎలా అయితే హైదరాబాద్ ను డెవలప్ చేశారో మేము కూడా మన ఖమ్మంని డెవలప్ చేసే అవకాశం వచ్చింది. మన మధిరను డెవలప్ చేసే అవకాశం వచ్చింది. మన జీవితాలు బాగుపడే అవకాశం వచ్చింది. ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచంలోనే భారతదేశాన్ని గొప్ప దేశం కింద తీర్చిదిద్దుతున్న సమయంలో భారతదేశంలో కూడా అనేక ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయి. మరి మన ఖమ్మం ఏం పాపం చేసింది అని మన మధిర అభివృద్ధి ఏమైంది అని సూటిగా ప్రశ్నించారు పది సంవత్సరాల నుంచి మనం చూస్తున్నాం గానీ ఖమ్మం గానీ, కొత్తగూడెం గాని , పాల్వంచ లాంటి ఏ ఒక్క పట్టణం మనం గర్వించదగ్గ అభివృద్ధి జరగలేదు.మనకు కావలసింది వైద్యం ఇక్కడ మనం మన అవసరాలు కూడా ఇక్కడ తీరడం లేదు. కనీసం మధిర లాంటి పట్టణంలో ప్రభుత్వ హాస్పిటల్ ఆధునీకరణ కావట్లేదు. మన తమ్ముళ్లు అందరూ చదువుకోవడానికి మంచి కళాశాలలు కావాలి. ఇక్కడ వ్యాపారాలు పెద్ద ఎత్తున జరిగే అయ్యే పరిస్థితిలు కనపడట్లేదు . పరిశ్రమలు గాని మార్కెటింగ్ విధానాలు కానీ మనకు ఇచ్చింది లేదు. మరి భారతదేశం అంతా ఐటీ రంగంతోటి అభివృద్ధి చెందుతా ఉంటే మరి మన ఇక్కడ ఒక్క ఐటీ సెక్టార్ గాని , ఏదైనా కాల్ సెంటర్ గాని అవకాశం ఉన్నా ఇక్కడ రావట్లేదు. మన లోకల్ సమస్యలు చాలా ఉన్నాయి కానీ వాటిని పట్టించుకునే నాధుడు లేదు.

సింహపురి, గౌతమి, నవజీవన్ , ఈస్ట్ కోస్ట్ ఎక్స్ ప్రెస్ రైళ్లు ఇక్కడ ఆగాల్సిన అవసరం ఉంది. రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం కావాలి. మనకు ఏమి కావాలో మనకు ఐడియా ఉంది. నరేంద్ర మోడీనీ మనం అడిగి మన హక్కులు , మనకు ఏవైతే అవకాశాలు ఉన్నాయో వారికి తెలిపి వాటిని తేవడం మన బాధ్యత. ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది.నేను ఈ గడ్డ బిడ్డను. అశ్వారావుపేట దగ్గర తిమ్మంపేట మా ఊరు. ఇక్కడ అవకాశాలు తెలుసు. ఇక్కడ సమస్యలు తెలుసు. మీలో ఒకడినైన నన్ను మీరు ఢిల్లీ పంపితే నరేంద్ర మోడీ దృష్టికి తెచ్చి ఇక్కడ కావాల్సిన పనులన్నీ పూర్తి చేసుకుందాం. ఇప్పుడు మనకి రాజకీయాలు వద్దు. ఏ పార్టీ అయినా సరే, ఏ పార్టీలో ఉన్నా , ఎవరైనా సరే మనం ఈ గడ్డబిడ్డలం ఇప్పుడు మన అభివృద్ధి కోసం మన పార్టీలను పక్కనపెట్టి మీరు మీ గుండెని నమ్మి ఓటు వేయండి. మనకిప్పుడు అభివృద్ధి చేసుకునే అవకాశం వచ్చింది . నరేంద్ర మోడీ ఈసారి మన కోసం మన పిల్లల కోసం మనం పుట్టిన గడ్డ కోసం ఈసారి భారతీయ జనతా పార్టీకి ఛాన్స్ ఇవ్వండి. ఇక్కడ సమస్యలు కంటే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. కాబట్టి మనం ఈసారి ఐదు సంవత్సరాలు అభివృద్ధి చేసుకోడానికి పెద్దలు డాక్టర్ రామనాథం లాంటి వారి సలహాలు, తెలుగుదేశం, జనసేన, ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు ఉంది ఎవరికి వారు మీరే ఎంపీ అభ్యర్థులు .మీరు నా తరపున మనకు కావాల్సిన అభివృద్ధి కోసం మీరు మన వాళ్ళందరిని ఉదయాన్నే పోలింగ్ బూత్ లకు పంపించి ఓటు వేపించి మనం దేశం కోసం మన వంతు మనం కర్తవ్యం నిర్వర్తించాలని కోరుతున్నాను అంటూ భారత్ మాతాకీ జై సర్వేజనా సుఖినోభవంతు అంటూ ముగించారు ఇంకా ఈ కార్యక్రమంలో టిడిపి ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మరియు ఎమ్మార్పీఎస్ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు

# నామ నాగేశ్వరరావు గెలుపే లక్ష్యంగా సేవాలాల్ సేన శ్రేణులు విస్తృత ప్రచారం

**తిరుమలాయపాలెం, మే 9, ప్రజా జ్యోతి :** ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ బి ఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలిపే లక్ష్యంగా సేవాలాల్ సేన జిల్లా నాయకులు పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి గుగులోత్ నెహ్రూ నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ సేన శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు గురువారం మండల పరిధిలోని చంద్రు తండా మర్రి తండ గోల్ తండా అజ్మీర తండా పడమటి తండా ఆయా గిరిజన తండాలలో ఖమ్మం పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావును గెలి పించాలని గిరిజన తండాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా సేవాలాల్ సేన జిల్లా నాయకులు పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి గుగులోత్ నెహ్రు నాయక్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గెలిచిన ఐదు నెలల్లో ఏ ఒక్క



హామీ కూడా నెరవేర్చలేదని అన్నారు రైతులకు రుణమాఫీ రైతుబంధు ప్రతి ఎకరాకు 500 రూపాయలు బోనస్ మహిళలకు 2500 వృద్ధులకు 4000 పెన్షన్ వికలాంగులకు 6000 వేల పెన్షన్ కళ్యాణ లక్ష్మికి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని మోసపూరిత వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క ఆమె కూడా నెరవేర్చలేదని అన్నారు ఈ ప్రాంతంలో గిరిజన తండాలలో తీవ్రంగా నీటి ఎద్దడి ఉన్నప్పుడు నామ ట్రస్టు ద్వారా ట్యాంకర్లతో మంచినీటి ని సరఫరా చేసి ప్రజలను ఆదుకున్నారని అలాంటి వ్యక్తి అయిన నామ నాగేశ్వరరావు కు అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమం లో గిరిజన సేవాలాల్ సేన మండల నాయకులు భూక్య బద్రి నాయక్ సింహాద్రి నాయక్ నరేష్ నాయక్ రవీందర్ నాయక్ లక్షిత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.